RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక




ఎడిటర్ : సిహెచ్. శివకుమార్  సంపుటి : 04  సంచిక : 240
శనివారం, ఆగస్టు 15, 2026 , పేజీలు - 4  వెల : 2/-

# తెలంగాణలో రూ.200 కోట్లతో కొత్త పథకం..

## 18,766 ఆటోలు ఈవీలుగా మార్పు, కేబినెట్ నిర్ణయాలివే!




**హైదరాబాద్:** తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చే పథకానికి రూ.200 కోట్లతో ఆమోదం లభించింది. అర్హులైన ఆటో డ్రైవర్లకు గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ అందనుంది. మరోవైపు.. సన్న ధాన్యానికి బోనస్ ఇవ్వాలని నిర్ణయించారు. విద్య, సాగునీరు, పారిశ్రామిక విధానాలకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కీలక నిర్ణయాల దిశగా తెలంగాణ కేబినెట్ అడుగులు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో రవాణా, వ్యవసాయం, విద్య, సాగునీరు, పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు వంటి పలు అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణతో పాటు ఆటో డ్రైవర్లకు ఊరటనిచ్చేలా కొత్త పథకానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే రైతులకు సన్న రకాల ధాన్యంపై బోనస్, భారీ పెట్టుబడులను ఆకర్షించే గ్లోబల్ సమ్మిట్, కొత్త విద్యా సంస్థలు, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుపై నిర్ణయాలు తీసుకుంది.

హైదరాబాద్‌ను పచ్చని నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

నగరంలో ప్రస్తుతం నడుస్తున్న 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు రూ.200 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయిం చనుంది. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనంపై గరిష్ఠంగా రూ.1.50 లక్షల సబ్సిడీ ఇవ్వనున్నారు. పాత ఆటోకు ఈవీ కిట్ అమర్చుకోవడం లేదా పాత వాహనాన్ని స్క్రాప్ చేసి కొత్త

రైతులకు రూ.500 బోనస్‌సన్న రకాల వరి సాగును ప్రోత్సహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 7 రకాల సన్న ధాన్యా నికి ఈ ఏడాది నుంచి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిం చనుంది. రైతులకు ఈ పంటలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను రైతు వేదికలు, గ్రామ పంచాయతీల ద్వారా నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది.

### అంబేడ్కర్, జ్యోతిబా పూలే స్ఫూర్తితో

# విద్యార్థులు చదువుకోవాలి

## : సీఎం రేవంత్ రెడ్డి..



**హైదరాబాద్:** చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్య ఒక్కటే తలరాతలను మార్చే మార్గమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ (శుక్రవారం) నెక్లెస్ రోడ్డులో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒకవైపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మరోవైపు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జ్యోతిబా పూలే విగ్రహాలను ఆవిష్కరించుకోవడం గర్వకారణమని రేవంత్ పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్ చౌరస్తా ఇప్పుడు అద్భుతంగా మారిందని చెప్పారు. 150 ఏళ్ల క్రితమే జ్యోతిబా పూలే చదువే ఏకైక మార్గమని చాటిచెప్పారని, తాను చదువుకోవడంతో పాటు తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించి ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇంతకాలం తర్వాత కూడా పూలేను ఆదర్శ పురుషుడిగా గుర్తిస్తున్నామంటే ఆయన ఆలోచనల గొప్పతనం అర్థమవుతోందని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం జ్యోతిబా పూలే ఆలోచనలను కొనసాగిస్తోందని తెలిపారు. కుల నిర్మూలన, సామాజిక చైతన్యం సాధించాలంటే అందరూ కలిసి చదువుకోవడం, జీవించడం అవసరమన్నారు. అందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకొస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని, నర్సరీ నుంచి విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌తో కల్పిస్తున్నామని తెలిపారు.

### రాహుల్ 'మోదీ-మెలోని' వ్యాఖ్యలపై విదేశాంగ శాఖ,?

# బీజేపీ ఆగ్రహం



**ఢిల్లీ, ఆగస్టు 14:** ఇటలీ ప్రధాని జార్జియా మెలోనిపై రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్ నాయ కులు చేసిన విమర్శలపై కేంద్రం స్పందించింది. ఈ అంశంపై విదేశాంగ మంత్రిత్వశాఖ ఒక ప్రకటన చేసింది. 'భారత్.. ఇటలీతో బలమైన సంబంధాలు కలిగి ఉందని, దీనిని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొంది. రెండు దేశాల మధ్య స్నేహం, ద్వైపాక్షిక సంబంధాలకు పరస్పర గౌరవం, అవగాహన ముఖ్యమని వెల్లడించింది.

మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచ నాయకులను కౌగిలించుకోవడంపై విమర్శలు చేస్తూ, ప్రధాని విదేశాంగ విధాన నిర్వహణను ఎగతాళి చేసినందుకు రాహుల్ గాంధీపై బీజేపీ విరుచుకుపడింది. అంతేకాకుండా, ఆ కాంగ్రెస్ ఎంపీ 'సంస్కారహీనమైన, అసభ్యకరమైన' భాషను ఉపయోగించారని, ప్రతిపక్ష నాయకుడి పదవి గౌరవాన్ని తగ్గించారని దుయ్యబట్టింది.

### జీఆర్ఎంబీ అజెండా నుంచి తెలంగాణ

# వ్యతిరేక అంశాలు తొలగించాలి

## : హరీశ్‌రావు



**హైదరాబాద్, ఆగస్టు 14 :** అర్ధసత్యాలు, అబద్ధాలు, కట్టుకథలతో చరిత్రను మార్చలేరని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. వాస్తవాలు వెలుగులోకి రాకుండా అడ్డుకోలేరని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిని ఎక్స్ వేదికగా హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం లేకుండానే రికార్డు పంటలు పండాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రచారం చేస్తోందని నిలదీశారు. మరి గోదావరి జలా లను ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా గట్టిగా ఎత్తిపోయాలని అధికారులను ఎందుకు ఆదేశిస్తున్నారు? అని ప్రశ్నించారు. ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, దేవాదుల, సీతారామ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడం, చెరువులను పునరుద్ధరించడం, భూగర్భ జలాలను పెంచడం, రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడం.. ఇవన్నీ రికార్డు స్థాయి పంట సాగుకు కారణాలు కావా? అని హరీశ్‌రావు నిలదీశారు. మసిపూసి మారేడు కాయ చేసినంత మాత్రాన వాస్తవాలు దాగుతాయా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎల్లంపల్లి - మిడ్‌మానేరు కాళేశ్వరం వ్యవస్థలో కీలక భాగాలనే వాస్తవాన్ని ఎంత దాచిపెట్టినా చరిత్రను మార్చలేరని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ద్వారా ా=ూా, నిజాంసాగర్ పూర్తి ఆయకట్టు స్థిరీకరణకు బాటలు పడ్డాయనే వాస్తవాన్ని కూడా విస్మరిం చలేరని అన్నారు. తెలంగాణకు శాపం.. వ్యవసాయం, సాగునీటి రంగాలపై కాంగ్రెస్ సర్కార్ చూపుతున్న నిర్లక్ష్యం యావత్ తెలం గాణకు శాపంగా మారిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేయాలి

## : రాష్ట్రపతి ముర్ము



**ఢిల్లీ, ఆగస్టు 14:** దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు దేశ ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలని ఆమె సూచించారు. రాజ్యాంగం దేశ ప్రజలకు అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి అన్నారు. యువత తమ ప్రతిభను ఉపయోగించుకుని తమ స్వప్నాలను సాకారం చేసుకోవడంతో పాటు దేశ ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

### విజయ్ సర్కార్ కు సుప్రీం బిగ్ రిలీఫ్..!

# మద్రాస్ హైకోర్టు ఆర్డర్ పై స్టే ..!




**తమిళనాడు:** తమిళనాడులో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కరూర్ లో టీవీకే అధినేత విజయ్ నిర్వహించిన ర్యాలీలో భారీ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఇందులో 41 మంది చనిపోయారు. వీరి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పిస్తూ విజయ్ సర్కార్ తాజాగా నిర్ణయం తీసుకుంది. దీన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన మద్రాస్ హైకోర్టు ఈ నిర్ణయాన్ని రద్దు చేసింది. దీంతో విజయ్ సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. గతేడాది సెప్టెంబర్ లో చోటు చేసుకున్న కరూర్ తొక్కిసలాటలో మరణించిన 41 మంది మృతుల కుటుంబాల్లో ఒకరి చొప్పున విజయ్ సర్కార్ కారుణ్య నియామకాలు చేపట్టింది. దీన్ని తప్పుబట్టిన మద్రాస్ హైకోర్టు.. ఆ ఉద్యోగాలను రద్దు చేసింది. దీంతో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, ఇతరులు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. వీటిపై జస్టిస్ జె.బి.పార్దివాలా , జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఇవాళ స్టే ఇచ్చింది. అలాగే తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఇతర అధికారులకు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు.. బాధితుల కుటుంబాలకు ఉపాధి కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేయడంపై పిల్ వేసిన పిటిషనర్ కు ప్రశ్నలు వేసింది. ఒక విషాద సంఘటన బాధితులకు రాష్ట్రం ఉపాధి కల్పించడంలో సమస్య ఏమిటని ప్రశ్నించింది.

### సోషల్ మీడియాలో భాష జాగ్రత్త..


# జనసేన శ్రేణులకు పవన్ కళ్యాణ్ వార్నింగ్..



**అమరావతి:** మీడియాతో మాట్లాడే సమయంలో, సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జనసైనికులకు అధినేత పవన్ కళ్యాణ్ సూచించారు. అలాంటి వేళల్లో పార్టీ మార్గదర్శ కాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. వ్యక్తిగత విషయాలు, దూషణల జోలికి వెళ్లవద్దని, జనసేన సిద్ధాంతం, భావజాలానికి వ్యతిరేకంగా మాట్లాడేవారిని ఉపేక్షించేది లేదని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. రెచ్చగొట్టేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జనసేన పార్టీ నాయకులకు, శ్రేణులకు జనసేనఅధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వేదికగా వివిధ విషయాలపై మాట్లాడే సమయంలో, అలాగే పోస్టులు పెట్టేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో వాడేభాష, భావ వ్యక్తీకరణ విషయంలో పరిధి దాటవద్దని జనసేన నేతలు, జనసైనికులు, వీరమహిళలకు పవన్ కళ్యాణ్ సూచించారు. అనవసర విషయాలపై ఇష్టానుసారం భాషను ఉపయోగించి మాట్లాడటం సరికాదని పవన్ స్పష్టం చేశారు. ప్రసార మాధ్యమాలు, సోషల్ మీడియాలో మాట్లాడే సమయంలో కచ్చితంగా పార్టీ నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే జనసేన శ్రేణులకు పవన్ కళ్యాణ్ పలు సూచనలు చేశారు. ఎవరూ కూడా వ్యక్తిగత విషయాలు, వ్యక్తిగత దూషణల జోలికి వెళ్లవద్దని సూచించారు. అలాగే ?పార్టీల సిద్ధాంతాలు , మార్గదర్శకాలకి అనుగుణంగా స్పందించాలని స్పష్టం చేశారు. ఏదైనా విషయంపై మాట్లాడే సమయంలో ఆవేశానికి గురికావొద్దని.. అసభ్య పదజాలాన్ని వాడవద్దని ఆదేశించారు. మహిళలను గౌరవించి మాట్లాడాలన్న పవన్ కళ్యాణ్.. జనసేన అంతర్గత అంశాల పట్ల సోషల్ మీడియా వేదికగా ఇష్టానుసారం మాట్లాడకూడదని స్పష్టం చేశారు. జనసేన భావజాలాన్ని కించపరిచేలా మాట్లాడేవారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

మరోవైపు జనసేన క్రమశిక్షణావళికి విఘాతం కలిగించేలా వ్యవహరించేవారు, జనసైనికుల్ని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేసేవారితో జాగ్రత్తగా ఉండాలని పార్టీ సూచించారు.

## భారత్‌ను 'వాచ్‌లిస్ట్' లో పెట్టిన అమెరికా



**అమెరికా:** ఇష్టానుసారంగా విధిస్తోన్న టారిఫ్ లతో భారత్ సహా అన్ని దేశాలనూ బెంబేలెత్తిస్తోన్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. రష్యాను బద్ధశత్రువుగా పరిగణి స్తోన్నారు. ఆ దేశంతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న.. ప్రత్యేకించి– క్రూడాయిల్ కొనుగోలు చేస్తోన్న దేశాలన్నింటిపైనా విరుచుకుపడుతున్నారు. కొరడా ఝుళిపిస్తోన్నారు. ఈ క్రమంలో భారత్ పై గతంలో ఎకాఎకిన 50 శాతం అదనపు టారిఫ్ లను విధించారు. ఈ భారీ టారిఫ్ లను తప్పించుకోవడానికి భారత్ సహా సుమారు 40 దేశాలు ఓ షాడో నెట్‌వర్క్ ద్వారా చైనాకు సహకరిస్తున్నాయని అమెరికా సంచలన ఆరోపణలు చేసింది. చైనా వస్తువులపై అదనపు టారిఫ్ భారం పడకుండా తమ దేశానికి తరలిస్తోన్నాయని విమర్శించింది. ఈ నెట్ వర్క్ మూలాలను అడ్డుకోవాలని నిర్ణయించింది. ఈ రవాణాను గుర్తించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను సైతం వినియోగించనున్నట్లు వైట్ హౌస్ వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్వైజర్ పీటర్ నవారో దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ది గ్రేట్ ట్రాన్స్‌షిప్‌మెంట్ స్కామ్ అనే నివేదికను ఆయన విడుదల చేశారు. చైనా అనుసరిస్తున్న అనుచిత వాణిజ్య పద్ధతులపై 2018లో ట్రంప్ ప్రభుత్వం తొలిసారిగా సెక్షన్ 301 కింద టారిఫ్ విధించిన తర్వాత.. ఈ నెట్ వర్క్ మరింత విస్తరించిందని ఇందులో పొందుపరిచారు. ఇలా టారిఫ్ భారం పడకుండా ఏటా సుమారు మార్కెట్లోకి ప్రవేశిస్తున్నాయని అంచనా వేశారు.

# మయూరి నగర్ లో సెట్బ్యాక్స్ గాలికొదిలి..

# అనుమతులు లేని షట్టర్లు..

**- అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటి?**





**అమీన్ పూర్, ఆగస్టు 14:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో బిల్డర్లు నిబంధనలను కాలరాస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సెట్ బ్యాక్స్ వదలకుండా, ఎలాంటి అనుమతులు లేని అనధికార షట్టర్లను సైతం యథేచ్ఛగా నిర్మిస్తుండటంతో స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహంసామాన్యులు చిన్నపాటి ఇల్లు కట్టుకోవడానికి ప్రయత్నిస్తే చాలు... వెంటనే రంగ ప్రవేశం చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు, నిర్మాణాలను ఆపేసి హడావుడి చేస్తుం టారు. కానీ, కోట్లు విలువ చేసే అక్రమ నిర్మాణాలను, అనుమ తులు లేని షట్టర్లను బిల్డర్లు కడుతుంటే మాత్రం అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమ వుతున్నాయి.అక్రమాలకు అధికారులే మద్దతా?బిల్డర్లు ఇంత బరితెగించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు, కాలనీవాసులు నిలదీస్తున్నారు. అధికారుల ఉదాసీన వైఖరి చూస్తుంటే.. అక్రమ నిర్మాణాలకు వారే పరోక్షంగా మద్దతు ఇస్తున్నారనే అనుమానాలు కలుగు తున్నాయని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ఇప్పటికైనా జీహెచ్ ఎంసీ ఉన్నతాధికారు లు స్పందించి, మయూరి నగర్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా సాగు తున్న అనధికార షట్టర్లు మరియు నిర్మాణాలపై విచా రణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని, లంచాలకు అలవాటు పడి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు హెచ్చరిస్తున్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# పటాన్ చెరు లో ఘనంగా గూడెం విష్ణువర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

**- 250 మందికి పైగా యువకుల రక్తదానం.. ఉచిత**
**- వైద్య శిబిరం, అన్నదానం, రోగులకు పండ్ల పంపిణీ**
**- భారీ సంఖ్యలో పాల్గొన్న జిఎంఆర్, జివిఆర్ యువసేన సభ్యులు**





**పటాన్ చెరు, ఆగస్టు 14:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పెద్ద కుమారుడు, కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి 37వ జయంతి వేడుకలను జిఎంఆర్, జివిఆర్ అభిమానులు, స్నేహితులు శుక్రవారం పటాన్చెరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టి విష్ణువర్ధన్ రెడ్డి జ్ఞాపకాలను నాయకులు, యువకులు స్మరించుకున్నారు.పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిఎంఆర్ యువసేన, జివిఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి పైగా యువకులు ఉత్సాహంగా రక్తదానం చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ శ్రీనివాస్ పర్యవేక్షించారు. అదేవిధంగా, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నిరుపేద ప్రజల కోసం ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించారు. మరోవైపు, బ్లాక్ ఆఫీస్ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. అనంతరం అభిమానులు, సన్నిహితులు, యువసేన సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ.. గూడెం విష్ణువర్ధన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడిగా ఎదుగుతున్న క్రమంలో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సేవ పట్ల ఆయనకున్న ఆసక్తి, స్నేహశీలత, సేవా భావం ఎప్పటికీ ఆదర్శనీయమని కొనియ ాడారు. విష్ణువర్ధన్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఆయన జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, రామచంద్రారెడ్డి, పృథ్వీరాజ్, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, అశోక్, వెంకటేష్, రాజ్ కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతం 'సెలెస్టియా 2026'తో ఫ్రెషర్స్ కు స్వాగతం

**- స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో స్నేహభావంతో నిండిన ఉత్సాహభరితమైన వేడుక**






**పటాన్ చెరు, ఆగస్టు 14:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'సెలెస్టియా 2026' ఫ్రెషర్స్ పార్టీని ఆగస్టు 14న నిర్వహించింది. సంగీతం, నృత్యం, వినోదం, స్నేహభావంతో నిండిన ఉత్సాహభరితమైన వేడుకతో 2026–27 బ్యాచ్ ఇంజనీరింగ్ విద్యార్థులను ఈ వేడుకతో స్వాగతం పలికింది.ఈ కార్యక్రమం ఫ్రెషర్స్ కు తమ సీనియర్లు, సహచరులతో కలిసి మాట్లాడటానికి, కొత్త స్నేహాలను పెంచుకోవడానికి, గీతం కమ్యూనిటీలో భాగం కావడానికి ఒక ఉత్సాహభరతిమైన వేదికను అందించింది. ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు, ఆసక్తికరమైన ఆటలు, సంగీతం, అనేక సరదా కార్యకలాపాలతో ప్రాంగణం కళకళలాడుతూ, పండుగ వాతావరణాన్ని సృష్టించింది.ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణ గ్లామరస్ ర్యాంప్ వాక్. ఇక్కడ ఫ్రెషర్స్ తమ ఆత్మవిశ్వాసం, హుందాతనం, వ్యక్తిత్వం, శైలిని ప్రదర్శించారు. వారి ఉత్సాహభరితమైన భాగస్వామ్యం, ఉత్తేజకరమైన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గీతం నాయకుల చేతుల మీదుగా మిస్టర్ ఫ్రెషర్, మిస్ ఫ్రెషర్లకు సత్కారం చేయడంతో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ నాయకత్వం మాట్లాడుతూ, కొత్త విద్యార్థుల కోసం ఆసక్తికరమైన, స్వాగత పూర్వకమైన వేదికను ఏర్పాటు చేసినందుకు విద్యార్థి నిర్వాహకుల కృషిని అభినందించారు. 'సెలెస్టియా 2026' ఫ్రెషర్లకు తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించడమే కాకుండా, వారిలో జట్టు స్ఫూర్తిని, స్నేహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, గీతం సమాజం పట్ల బలమైన అనుబంధ భావాన్ని పెంపొందించిందని వారు పేర్కొన్నారు.గీతంలో తమ విద్యా ప్రయాణానికి ఒక చిరస్మరణీయమైన ఆరంభాన్ని అందించినందుకు ఫ్రెషర్లు తమ సీనియర్లకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో ఈ వేడుకలు ఆనందంగా ముగిశాయి.

## చేగుంట కన్యక పరమేశ్వరి ఆలయంలో 108 ముత్తైదువులతో ఘనంగా కుంకుమార్చన




**చేగుంట ఆగస్టు 14 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలోశ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా చేగుంటలోని ప్రసిద్ధ శ్రీ కన్యక పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం 108 మంది ముత్తైదువులతో కుంకుమార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.రాఘవ శర్మ పంతులు ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య జరిగిన ఈ పూజల్లో ముత్తైదువులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. కార్యక్రమం అనంతరం ప్రసాదాలు, తాంబూలాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బీసీ మహిళలకు కుట్టు మిషన్ పథకం - స్వయం ఉపాధికి బాట



**చేగుంట ఆగస్టు 14 మెదక్ టుడే న్యూస్**
బీసీ మహిళల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బి"కుట్టు మిషన్ పథకం" ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నం ఆంజనేయులు అన్నారు. ఆయన మాట్లాడుతూ, దుబ్బాక నియోజకవర్గంలో భర్త చనిపోయిన మహిళలు, ఒంటరి మహిళలు, వికలాంగులు, టైలరింగ్లో అనుభవం ఉన్న మేర కులస్తులకు ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీలో ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.రాహుల్ గాంధీ సామాజిక న్యాయం దిశగా జోడో యాత్ర చేపట్టారని, కుల గణనలో 56 శాతం బీసీ జనాభా ఉన్నట్లు తేలిందని పేర్కొన్నారు. అందుకే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసిందని, అది కేంద్ర ప్రభుత్వం పరిధిలో పెండింగ్లో ఉందని వివరించారు.ప్రగతి భవన్కు మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్గా పేరు మార్చామని, ఒక్కో నియోజకవర్గంలో వెయ్యి కుట్టు మిషన్లు పంపిణీ చేయడం ద్వారా మహిళల ఉపాధికి, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ఆంజనేయులు అన్నారు.

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి ఆశీస్సులు తీసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐలాపూర్ నర్సింగ్ రావు



**అమీన్ పూర్, ఆగస్టు 14:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలాపూర్ నర్సింగ్ రావు తన జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డిని, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ నీ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఐలాపూర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో పాటు మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ అడుగుజాడల్లోనే నడుస్తానని, వారు ఏ విధంగా సూచిస్తే ఆ మార్గంలో పార్టీ బలోపేతం కోసం ఎల్లవేళలా సైనికుడిలా పని చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్, హరీష్ రావు , కేటీఆర్ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.తన పుట్టినరోజును పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, పార్టీ శ్రేణులు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, చంద్రశేఖర్, కొల్లూరి గోపాల్, పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని నర్సింగ్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ



**చేగుంట ఆగస్టు 14 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కొత్తగా కళాశాలలో అడుగుపెట్టిన విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రమోద్ కుమార్, లెక్చరర్లు నర్సింలు, ఫర్జానా, బాలయ్య, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, శ్యామ్ సుందర్, స్వర్ణలత, రంజిత్, అరవింద్, రాధిక, శిరీష తదితరులు పాల్గొన్నారు. కొత్త విద్యార్థులకు లెక్చరర్లు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు నిర్వహించి వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చారు.

# సర్ నోటీసులకు ఈ 12 ధ్రువపత్రాలే సమాధానం - 1987 తర్వాత పుడితే తల్లిదండ్రులవీ చూపాల్సిందే

**హైదరాబాద్ :** మా పేరు ఓటరు లిస్టులో ఉంటుందా? ఒకవేళ ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) నోటీసులు వస్తే ఏం చేయాలి? అసలు ఓటు లేకుండా పోతుందా? ఏ సర్టిఫికెట్ చూపాలి? ఎన్యూమరేషన్ ఫారం సరిగ్గా నింపలేదని నోటీసు వస్తే ఏం చేయాలి? ఇలా చాలా మంది ఓటర్లలో చాలా వరకు సందేహాలు ఉన్నాయి. రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా, 2.64 కోట్ల పత్రాలకు (78.30 శాతం) డిజిటలైజేషన్ ప్రక్రియ జరిగింది. ఓట్లు తేడాలున్న జాబితా (అనామలీస్)లో ఉన్న ఓటర్లే 60 లక్షల మంది వరకు ఉన్నారు. ఎస్ఐఆర్-2002తో మ్యాపింగ్ అయి : వీరందరికీ నోటీసులు ఇవ్వడానికి ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 17న రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారులు ఓటరు ముసాయిదా జాబితాను ప్రకటించనున్నారు. ఆ రోజు ఎస్ఐఆర్-2002తో మ్యాపింగ్ అయి, సరిగా ఉన్న ఓటర్లు, నోటీసులు అందుకునే ఓటర్ల వివరాలు కచ్చితంగా తెలుస్తాయి. నోటీసులు వచ్చిన వారు కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 12



ఐడెంటిటీ కార్డుల్లో ఒకటి ఈఆర్వో ముందు హాజరై తప్పకుండా చూపించాలి. అప్పుడే ఓటు హక్కును కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఈఆర్వోకు చూపించాల్సిన 12 ధ్రువపత్రాలు ఇవే :

1) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూ ఉద్యోగులు లేదా పెన్షనర్లకు జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులు(పీపీవో)2) 01-07-1987 ముందు ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, ఎల్ఐసీ, స్థానిక సంస్థలు జారీ చేసిన గుర్తింపు 3) ప్రభుత్వం నిర్దేశించిన అధికారితో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్

4) విదేశాంగ శాఖ జారీ చేసిన పాస్‌పోర్టు

5) గుర్తింపు పొందిన బోర్డులు, విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్ (ఎస్?ఎస్?సీ) లేదా ఇతర విద్యార్హత పత్రాలు

6) సంబంధిత అధికారి జారీ చేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ పత్రం

7) అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం

8) క్యాస్ట్ సర్టిఫికెట్

9) జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్సీ) (ఎక్కడైనా అమలులో ఉంటే)

10) రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలు జారీ చేసిన కుటుంబ రిజిస్టర్ పత్రం

11) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా భూమి, ఇంటి కేటాయింపు ధ్రువీకరణ పత్రం

12) ఆధార్ కార్డు (కమిషన్ నిర్దేశించిన నిబంధనలు వర్తిస్తాయి)

ఏ వయసు వారు ఏం చూపాలి..1987 జులై 1వ తేదీ కంటే ముందు జన్మించిన వారు 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి చూపించాలి. 1987 జులై 1 నుంచి 2004 డిసెంబరు 2 మధ్యలో జన్మించిన వారు ఎన్నికల సంఘం పేర్కొన్న వాటిలో ఒక గుర్తింపు కార్డుతో పాటు తల్లిదండ్రుల్లో ఎవరిదైనా ఒకరి ఐడీ కార్డు కూడా చూపాలి. 2004 డిసెంబరు 2 తర్వాత పుట్టిన వారు తన సొంత గుర్తింపు కార్డుతో పాటు తల్లిదండ్రుల ఇద్దరి ఐడీ కార్డులు చూపించాలి.

# చేగుంట పాలిటెక్నిక్‌లో నూతన విద్యార్థులకు ఘన స్వాగతం



**చేగుంట ఆగస్టు 14 మెదక్ టుడే న్యూస్**

చేగుంటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం నూతన విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ చక్రవర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, సిబ్బంది పాల్గొని నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ఆ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి క్లారిటీ

**యాదాద్రి, ఆగస్టు 14 :** కాంగ్రెస్‌లో బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైందని మాత్రమే తాను చెప్పానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిన్న చేసిన ఈ వ్యాఖ్యలపై మరోసారి మీడియాకు ఆయన క్లారిటీ ఇచ్చారు. (శుక్రవారం) యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాజ్‌గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు. తానెక్కడా కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదని, విమర్శించనని రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చిచెప్పారు. నిజమైన కాంగ్రెస్ నాయకులను అణిచివేస్తున్నారనే విషయాన్ని తాను గుర్తు చేశానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో భాగంగా ఉద్యమకారులకు గుర్తింపు ఉండాలని సూచించారు. సీమాంధ్ర పాలకులు, సీమాంధ్ర మీడియా చెప్పుచేతల్లో తెలంగాణ కాంగ్రెస్, ప్రభుత్వం నడపవద్దని కోరారు. ప్రజాపాలన అంటే పేదల కోసం పని చేయాలని సూచించారు. పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు సీమాంధ్ర నాయకుల కోసం కాదని తెలిపారు. తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధి కూడా కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.



# ఈ నెల 23 అర్ధరాత్రి నుంచి ఆటోలు, క్యాబ్‌లు బంద్ - ప్రకటించిన కార్మిక సంఘాలు

ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23 అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు వివిధ కార్మిక సంఘాల నాయకులు ప్రకటించారు. హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సుందరయ్య కళా నిలయంలో రాష్ట్ర ఆటో, యాప్ ఆధారిత రవాణా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన సమావేశంలో 17 కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. లక్షలాది ఆటో, రిక్షాలతో హైదరాబాద్ దిగ్బంధిస్తాం : ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, సమ్మెలో భాగంగా ముఖ్యమంత్రి నివాసం, అసెంబ్లీ, ప్రజా భవన్‌లను ముట్టడించే కార్యక్రమాలు చేపడతామని ఐకాస కన్వీనర్ బి.వెంకటేశం తెలిపారు. లక్షలాది ఆటో రిక్షాలతో హైదరాబాద్‌ను దిగ్బంధిస్తామని ఆయన హెచ్చరించారు. ఆటో, రవాణా రంగాల కార్మికుల కోసం సంక్షేమ మండలిని ఏర్పాటు



చేయాలని వారు డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలను పెంచాల్సిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. ప్రభుత్వం కొత్త యాప్?ను ప్రవేశపెట్టాలి : ఓలా, ఉబర్, ర్యాపిడో స్థానంలో ప్రభుత్వం సొంతంగా కొత్త యాప్‌ను ప్రవేశపెట్టాలని వారు కోరారు. అలాగే ఆటో డ్రైవర్లకు రూ.12,000 ఆర్థిక సహాయం అందించే పథకం అమలుపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గాజుల ముఖేశ గౌడ్, మారయ్య, శ్రీకాంత్, రవిశంకర్, ప్రవీణ్, మల్లేశ్‌గౌడ్ తదితర నాయకులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఆటో, రిక్షా డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు సమర్పించేందుకు ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిశామని వారు తెలిపారు. గతంలో జరిగిన ఒక రోజు సమ్మె సమయంలో తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదని వారు ఆరోపించారు. డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆగదు : తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా నిరవధిక బంద్‌ను తెలియజేసే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి (టీఎస్టీయూసీ), శివానంద్ (టీఏఎమ్‌యూ), శ్రీనివాస్ (జీయూటీఎస్?), జామా (జీహెచ్?ఏడీయూ), దయానంద్ (టీటీడబ్ల్యూయూ), కొమురయ్య (టీఏడీయూ) రాజు గౌడ్ (క్యాబ్? యూనియన్?), ఐకాస నేతలు రవికుమార్, సలీం, మజాద్ పాల్గొన్నారు.

# వాహనదారులకు గుడ్‌న్యూస్ - చిన్నచిన్న ట్రాఫిక్ ఉల్లంఘనలకు కోర్టుల చుట్టూ తిరగక్కర లేదు!

**హైదరాబాద్ :** నగరానికి చెందిన ఓ యువకుడు రెన్యువల్ చేయని డ్రైవింగ్ లైసెన్స్?తో వాహన తనిఖీల్లో పట్టుబడ్డాడు. ట్రాఫిక్ అధికారి ఫైన్ వేయగా, గతంలో ఉన్న చలానాలతో కలిపి అతడిపై క్రైం రికార్డు నమోదైంది. నూతన సవరణ చట్టం ప్రకారం- ఇలాంటి ఉల్లంఘనలకు న్యాయస్థానానికి వెళ్లాల్సిన పని ఉండదు. క్రిమినల్ నేరంగా దీనిని పరిగణించరు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో కేసుల పరంగా ఎదురయ్యే ఇబ్బందులు ఇకపై తొలగనున్నాయి. కేంద్రం రూపొందించిన జన్? విశ్వాస్ సవరణ చట్టం -2026 ఈనెల 15వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. మోటర్ వెహికల్ యాక్టులో తీసుకొచ్చిన కీలక మార్పులు ప్రభావం చూపనున్నట్లుగా తెలుస్తోంది. నూతన మార్పులు, నిబంధనలపై రవాణా, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బందికి సరైన అవగాహన అవసరం అనే అభిప్రాయం నిపుణుల్లో వ్యక్తమవుతోంది. సానుకూలతలు :కేసులు సత్వరంగా పరిష్కారమయ్యే అవకాశం : చిన్న



పాటి ట్రాఫిక్ ఉల్లంఘనలు, సాంకేతిక లోపాలపై న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఈ-చలానాలు, జరిమానాలు డిజిటల్ వేదికల్లో నేరుగా చెల్లించేందుకు అవకాశం ఉంటుంది. దీనివల్ల కేసులు మరింత వేగంగా పరిష్కారం అవుతాయని రవాణా శాఖ అధికారి అన్నారు. క్రిమినల్ ముద్ర నుంచి రక్షణ : వాహన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ ఆలస్యం వంటివాటిని కొత్త చట్టం కింద నేరంగా పరిగణించరు. ఇలాంటి వెసులుబాట్లు ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నిస్తున్న యువత, ఇతర డ్రైవర్లకు ఉపశమనం కలిగిస్తాయని నగరానికి చెందిన న్యాయవాది ఒకరు అభిప్రాయపడ్డారు. వ్యాపార, రవాణా రంగానికి ఊరట : వాణిజ్య వాహన రవాణా నిబంధనలు మరింత సరళతరం కానున్నట్లుగా తెలుస్తోంది. కొత్త నిబంధనలతో చిక్కులు తగ్గి సరుకు రవాణా మరింత సులభతరం అవుతుందని ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులు, లారీల యజమానులు చెబుతున్నారు. అమల్లో ఉన్న సవాళ్లు :అధికార దుర్వినియోగానికి పాల్పడే అవకాశం: కోర్టుల ప్రమేయం లేకుండా కార్యనిర్వాహక అధికారులే ఫైన్(జరిమానా)) విధించడం వల్ల అవినీతి లేదా అధికార దుర్వినియోగానికి దారితీసే అవకాశం ఉంటుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. రహదారి భద్రతపై ప్రభావం : అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలను నడిపే నేరాల విషయంలో కఠిన వైఖరి కొనసాగనట్లయితే రోడ్డు భద్రతకు విఘాతమేర్పడుతుంది. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు మరింత పెరిగే ప్రమాదముందని రవాణాశాఖ అధికారులు భావిస్తున్నట్లుగా సమాచారం. బాధితుల హక్కుల పరిరక్షణ : రోడ్డు ప్రమాద బాధితుల హక్కులు, మోటార్ యాక్సిడెంట్స్ భంగం కలగకుండా ఉండే విధంగా కొత్త నిబంధనల అమలు జరగాలనే అభిప్రాయం ఉంది.

# నేరాల స్వరూపం ఎప్పటికప్పుడు మారుతోంది: డీజీపీ ఆనంద్



**హైదరాబాద్, ఆగస్టు 14 :** నేరాల స్వరూపం ఎప్పటికప్పుడు మారుతోందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారిలో రిటైర్డ్ ఉద్యోగులే ఎక్కువగా ఉంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఈరోజు (శుక్రవారం) నిర్వహించిన సురక్ష కా తిరంగా సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారుసురక్ష కా తిరంగా కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్‌ను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కల్పిస్తున్నామని డీజీపీ తెలిపారు. కొన్నేళ్ల క్రితం వరకు ఫిజికల్ దోపిడీలు జరిగేవని.. కానీ ఇప్పుడు నార్కోటిక్, సైబర్ నేరాలు పెరిగాయని వెల్లడించారు. నార్కోటిక్స్ బారినపడి విద్యార్థులు, యువకులు తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు.. ఫిర్యాదు చేయడానికి కూడా వెనకాడుతున్నారని చెప్పుకొచ్చారు. సైబర్ నేరాల బారినపడుతున్న వారు.. ఎవరు ఏం అనుకుంటారోనని బయటకు కూడా చెప్పుకోవడం లేదని డీజీపీ అన్నారు. తాము 40 రకాల సైబర్ నేరాలను గుర్తించామని తెలిపారు. ఇందులో ఎక్కువగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ ఉంటున్నాయని వివరించారు. తాము ఎంత అడ్డుకట్ట వేస్తున్నా.. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ కొత్తగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# సీఎం డైరెక్షన్‌తోనే భూముల నిషేధం'.. ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు

**హైదరాబాద్, ఆగస్టు 14:**

తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో భాగంగా కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉద్దేశపూర్వకంగా భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి లేదా అయనకు సంబంధించిన వారి నుంచి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వాటిని క్లియర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇది నేరుగా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. భూముల విలువ ఎక్కువగా ఉన్న చోట ఈ తరహా దందా నడుస్తోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఇది కేవలం బాధితుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో భాగమే అని అన్నారు.



బాధితులు కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫొటో లేకపోవడంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఫొటో కచ్చితంగా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్రం తన వాటా కింద ఇచ్చే బియ్యానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం లేదని రఘునందన్ రావు ఆక్షేపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్రం ఇస్తున్నవేనని ఎంపీ పేర్కొన్నారు. ఒక్క కిలో బియ్యం ఇస్తూ కార్డుపై ముగ్గురు కాంగ్రెస్ నేతల ఫొటోలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలతో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడాన్ని రఘునందన్ రావు ఆక్షేపించారు. మోదీ ఫొటో లేకపోవడంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో




1.06 కోట్ల రేషన్ కార్డుల పంపిణీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారు 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, కొత్తగా ఎన్ని ఇస్తున్నారో ప్రభుత్వం వెల్లడించాలన్నారు. రేషన్ కార్డుల ముద్రణ ఖర్చులు, టెండర్ల వివరాలు బయటపెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. కార్డుల ముద్రణ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు, ఎన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారనే వివరాలను వెల్లడించాలన్నారు. అదేవిధంగా, రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, వారికి గౌరవ వేతనం చెల్లించాలని పేర్కొన్నారు. పెంచిన రేషన్ డీలర్ల కమిషన్‌ను వెంటనే ఇవ్వాలని, బియ్యంలో నూకలు ఎక్కువగా ఉన్నాయన్న ఫిర్యాదులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల ద్వారా తెలంగాణలోని పేదలకు మరిన్ని నిత్యావసర సరకులు అందించాలని సూచించారు. కర్ణాటక తరహాలో కందిపప్పు, నూనె, రాగులు, చక్కెర, గోధుమలు ఇవ్వాలని.. బియ్యం వద్దనుకునే వారికి ప్రత్యామ్నాయ ఆహార ధాన్యాలు అందించాలన్నారు. పేదల ఆహార భద్రతపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చూపాలని అన్నారు. అలాగే, రేషన్ కార్డుల పంపిణీని పునఃపరిశీలించాలని, మోదీ ఫొటోతో కొత్త కార్డులు ముద్రించాలని ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

## జగన్ అసెంబ్లీకి రాని మొద్దు విద్యార్థి



**విజయవాడ, ఆగస్టు 14:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ మానసిక పరిస్థితి బాగోలే దన్నారు. జగన్ ఒక తప్పిన విద్యార్థి కాబట్టే.. అసెంబ్లీకి రావడం లేదని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వస్తే ఏపీ పీఎస్సీలో జరిగిన అక్ర మాలు అన్నిటినీ ప్రశ్నిస్తారన్న భయంతో ముఖం చాటేశారని అన్నారు. జగన్ అసెంబ్లీకి రాని ఒక మొద్దు విద్యార్థి అంటూ దుయ్యబట్టారు. ఈరోజు డీఎస్సీపై విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నా రని తెలిపారు. జెన్ జీ ఉద్యమాల పేరిట 50, 60 సంవత్సరాల వయసుగల వారితో తాము ఉద్యమాలు చేయడం లేదంటూ సెటైర్ విసిరారు. ఈనెల 16న(ఆదివారం) విజయవాడ నడిబొట్టులో ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నారని ఎంపీ చెప్పారు. ఈ ర్యాలీలు చూసైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలని హితవుపలికారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలను డైవర్ట్ చేయడానికి డీఎస్సీలో అవకతవకలు జరిగాయంటూ.. వైసీపీ విషయా న్ని పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. జెన్ జీ అంతా నారా లోకేశ్, పవన్ కల్యాణ్ వెనకే ఉన్నారని తెలిపారు. జగన్ చేసే ర్యాలీలు చూపిస్తే పార్లమెంట్ వేదికగా ఉన్న వారంతా ఈ వయసు వాళ్లంతా జెన్ జీ లా అని నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ఎన్ని చెప్పినా అసెంబ్లీ ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై చర్చించి తీరుతామని ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు.

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి పెంచాలి



**అమరావతి:** రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి వినియోగదారులకు తక్కువ ధరకే అందించేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని 130 రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటు సాధ్యసా ధ్యాలపై అధ్యయనం చేయాలన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల విద్యుత్ ఉత్పత్తికి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పవర్ జనరేషన్ ప్లాన్స్ : సచివాలయంలో విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్రంలో వేగంగా పుంజుకుంటున్న పారిశ్రామికీకరణ వల్ల ప్రతి ఆరేళ్లకు విద్యుత్ వినియోగం రెట్టింపవుతోందని దీనికి తగ్గట్టుగా పవర్ జనరేషన్ ప్లాన్స్ రూపొ ందించాలని సీఎం అధికారులకు సూచించారు. పోలవరంతో పాటు ఇతర రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఎకనమిక్ ఫీజిబిలిటీపై సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు పీఎం సూర్యఘర్ కింద సెప్టెంబరు నాటికి 6 లక్షల సోలార్ కనెక్షన్లు నాన్ సూర్యఘర్ కింద మరో 3 లక్షల కనెక్షన్లను వేగవంతం చేయాలన్నారు. వీటితో పాటు అదనంగా 10 లక్షల కనెక్షన్ల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. కుసుమ్ పథకం లక్ష్యాలను చేరు కుంటూనే మరో 2వేల మెగావాట్ల సామర్థ్యం కోసం కేంద్రాన్ని కోరాలని సూచించారు. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ వంటి పునరుత్పాదక వనరులను సమన్వయం చేస్తూ రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి : విద్యుత్ కొనుగోలు ధరలను తగ్గించడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని సీఎం తెలి పారు. యూనిట్ విద్యుత్ కొనుగోలు ధరను ఈ ఏడాదే 4 రూపాయల 60పైసలకి తగ్గించాలని 2029 నాటికి దీన్ని 4 రూపాయలకు తీసుకు రావాలని అధికారులకు గడువు విధించారు. పవర్ స్వాపింగ్, కుసుమ్, సూర్యఘర్ వంటి వివిధ మోడళ్లను సమర్థంగా ఇంటిగ్రేట్ చేయడం ద్వారా ఇది సాధ్యమవుతుందన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో ఆప్టిమైజేషన్ ద్వారా ఇప్పటికే రూ. 234 కోట్లు, ప్రాంప్ట్ పేమెంట్ రిబేట్ కింద రూ. 100 కోట్లు ఆదా చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇకపై విద్యుత్ సంస్థలపై ఉన్న రుణ భారాన్ని తగ్గించేందుకు ఆర్థిక సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరిపి వడ్డీ రేట్లను తగ్గించాలని ఆదేశించారు. రేటింగ్ విధానం : ఆస్తుల కల్పన, మూలధన పెట్టుబడుల కోసం మాత్రమే అప్పులు చేయాలని ఇతర రోజువారీ అవసరాల కోసం రుణాల కోసం వెళ్లే పరిస్థితి రాకూడదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని 6 విద్యుత్ సంస్థలు సమర్థంగా పని చేసేలా రేటింగ్ విధానాన్ని తీసుకురావాలని సీఎం ని . ప్రైవేట్ కార్పొరేట్ తీర్చిదిద్దాలని, ప్రతి సంస్థకు కచ్చితమైన లక్ష్యాలను నిర్దేశించాలని ఆదేశిం చారు. సాధారణ వినియోగదారులపై విద్యుత్ టారిఫ్ భారం పెంచకుండానే పంపిణీ నష్టాల ను సంస్థలను లాభాల బాట పట్టించాలన్నారు.

## త్వరలోనే కరవు ప్రాంత ప్రజల కల సాకారం - చివరిదశకు వెలిగొండ పనులు



**మార్కాపురం జిల్లా :**దశాబ్దాలుగా సాగు, తాగు నీటి కోసం అల్లాడిన ఉమ్మడి ప్రకాశం జిల్లా కరవు ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం కానుంది. ఆ ప్రాంతానికి సాగు, తాగు నీరిచ్చేందుకు చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం చివరి దశకు చేరింది. ఈ నెల చివరి వారంలో ట్రయల్ రన్ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అప్పటిలోగా మొదటి దశ పూర్తి చేసి నీళ్లు విడుదల చేస్తామని మంత్రి నిమ్మల రామానా యుడు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించా రు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న వెలిగొండ ప్రాజెక్టు జంట సొరంగాల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ఈ నెలలోనే నల్లమల సాగర్‌కు కృష్ణా జలాలను విడుదల చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానా యుడు స్పష్టం చేశారు. మార్కాపురం పరిధిలోని వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్‌ను ఆయన అర్ధరాత్రి వేళ స్వయంగా సందర్శించారు. దాదాపు నాలుగు గంటల పాటు టన్నెల్‌లోనే ఉండి 12వ కిలోమీటర్ వద్ద చిక్కుకున్న టీబీఎం వెలికితీత పనులను, లైనింగ్ పనుల పురోగతిని అధికారులు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. మరో వారంలోగా ఈ పనులన్నింటినీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు."ఈ నెలలోనే జంట సొరంగాల ద్వారా నల్లమల సాగర్‌కు కృ ష్ణా జలాలు విడుదల చేస్తాం. చంద్రబాబు నల్ల మల సాగర్‌లో కృష్ణా జలాలకు జలహారతి ఇస్తా రు. 3 దశాబ్దాల చిరకాల కోరికను కూటమి ప్రభుత్వం నెరవేర్చబో తుంది. గొడ్డలి పార్టీ నా యకుడు వెలిగొండను జాతికి అంకితమ ంటూ మోసం చేశారు. నిర్వాసి తులకు అన్నిర కాలుగా అండగా ఉన్నది కూటమి ప్రభుత్వమే" - ని మ్మల రామానా యుడు, మంత్రి ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయుడు త్వరలోనే నల్లమల సాగర్‌లో కృష్ణా జలాలకు స్వయంగా జలహారతి ఇస్తారని నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ప్రాంతీయ ప్రజల మూడు దశాబ్దాల చిరకాల కోరికను కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో 'గొడ్డలి పార్టీ' నాయకులు పనులు పూర్తి చేయకుండానే వెలిగొండను జాతికి అంకితం చేస్తున్నామంటూ ప్రజలను తీవ్రంగా మోసం చేశారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని, వారికి పూర్తి న్యాయం చేస్తుందని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సొరంగంలో విరిగిపడిన కొండచరియలు: మార్కాపురం జిల్లా అర్ధవీడు మండల పరిధిలోని వెలిగొండ ప్రాజెక్ట్ కాకర్ల ఆనకట్ట దగ్గర తూర్పు ప్రధాన కాలువ సప్లై ఛానల్ సొరంగంలో కొండ చరియలు విరిగి పడటంతో పనులు ముందుకు సాగడం లేదు. ఇటీవల వర్షాలకు సప్లయ్ ఛానల్ వెనుక భాగంలోని సొరంగం కొండపై భాగంలో సుమారు 20 మీటర్ల మేర పొడవునా 2 అడుగుల వెడల్పుతో పగుళ్లు ఏర్పడ్డాయి. దీంతో పైన ఉన్న దారిలో కొండచరియల జారిపడి దారంతా మూసుకుపోయింది. ఆ వ్యర్థాలు కింద సొరంగంలోకి జారిపడి పనులు నిలిచిపోయాయి. అయితే సమీప కొండ ప్రాంతంలో ఇంకా పెద్ద మొత్తంలో కొండ పగుళ్లు ఏర్పడటంతో కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పాదగయ క్షేత్రానికి పవన్ సతీమణి.. ఆలయంలో ప్రత్యేక పూజలు



**కాకినాడ జిల్లా, ఆగస్టు 14:** పిఠాపురం నియోజకవర్గంలోని పలు ఆలయాలను ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా సందర్శించారు. శ్రావణ మాసం తొలి శుక్రవారాన్ని పురస్కరించుకుని పాదగయ క్షేత్రంలో కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ సతీమణికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆపై శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానాన్నీ లెజినోవా సందర్శించారు. అలాగే కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర స్వామి, అమ్మవార్లనూ అన్నా లెజినోవా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న పవన్ సతీమణికి రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన ఇన్‌ఛార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అన్నా లెజినోవా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, ఇటీవల పవన్ కల్యాణ్‌కు ముంబైలోని ఆస్పత్రిలో భుజానికి సంబంధించిన శస్త్రచికిత్స విజయవంతమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీలోని పలు ఆలయాలను పవన్ సతీమణి సందర్శించి మొక్కులు చెల్లించుకుంటున్నట్లు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం తిరుమల శ్రీవారిని కూడా అన్నా లెజినోవా దర్శించుకున్నారు. అలిపిరి మెట్ల మార్గం గుండా కాలినడక తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్న విషయం తెలిసిందే.

## అక్టోబర్ నాటికి 70 లక్షల టన్నుల చెత్త తొలగింపు పూర్తి




**రాజమండ్రి, ఆగస్టు 14:** ఏపీలో ప్రతి రోజూ 7000 టన్నుల చెత్త వస్తోందని మంత్రి నారాయణ తెలిపారు. (శుక్రవారం) రాజమండ్రి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత చెత్త ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను వేసిందని మండిపడ్డారు. చెత్త పన్ను వేసినా లక్షల టన్నుల చెత్త వదిలేసి వెళ్లిపోయిందన్నారు. మున్సిపాలిటీల్లో మిగిలిన మొత్తం 70 లక్షల టన్నుల చెత్తను అక్టోబర్ నాటికి పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. 2014-19 లో 10 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని.. గత ముఖ్యమంత్రికి అవగాహన లేక వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లను రద్దు చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక.. కడప, కర్నూలు, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, పెద్దాపురంలో ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. పెద్దాపురంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పూర్తి కాగానే రాజమహేంద్రవరంలో వచ్చే చెత్తను అక్కడికి తరలిస్తామన్నారు. ఈలోగా వ్యర్థాల నిర్వహణ కోసం 107 మున్సిపాలిటీల్లో ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ఈ ప్లాంట్‌లు పూర్తి చేసి ఘన వ్యర్థాల నిర్వహణ చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని సీఎం చెప్పారని, విలీన గ్రామాల అంశంపై కోర్టు తీర్పు రాగానే ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## ఈనెల 28 వరకు అసెంబ్లీ సమావేశాలు! - 100 శాతం హాజరుకావాలని నిర్ణయం




**అమరావతి:** అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 17న ప్రారంభమై 28 వరకు జరిగే అవకాశం ఉన్నందున కూటమి ఎమ్మెల్యేలు 100% హాజరుకావాలని ప్రభుత్వ విప్‌ల సమావేశంలో నిర్ణయించారు. అలాగే సభ ముగిసే వరకు సభ్యులు తమ సీట్లలోనే ఉంటూ అర్థవంతమైన చర్చల్లో పాల్గొనాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. అసెంబ్లీలో జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ప్రస్తుతానికి సభ నాలుగు రోజులు ఉంటుందనుకున్నా, ఎన్ని రోజులు ఉంటాయో 17న శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ (బీఏసీ)లో తుది నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. అసెంబ్లీలోని టీడీఎల్పీ కార్యాలయంలో జీవీ ఆంజనేయులు అధ్యక్షతన విప్‌ల సమావేశం జరిగింది. శాసనసభ సభ్యులుగా జీతాలు పొందుతూ అసెంబ్లీని బహిష్కరించడం ఎంతమాత్రం సమంజసం కాదని వైఎస్సార్సీపీ తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయినా ప్రతిపక్షానికి బుద్ధి రాలేదని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి శవ రాజకీయాలు చేస్తున్నారని జీవీ మండిపడ్డారు. ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా ఉపాధ్యాయ నియామకాలు చేపడుతుంటే ప్రతిపక్షాలు బురద జల్లడం తగదని ఆక్షేపించారు. డీఎస్సీపై చర్చించేందుకు సిద్ధం : డీఎస్సీ అంశంపై అసెంబ్లీ వేదికగా చర్చించడానికి తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని జీవీ సవాల్ విసిరారు. శాసనసభలో గడిపే ప్రతి నిమిషం ఎంతో విలువైనదని, ప్రస్తుతం నిర్ణయించిన 4 రోజుల సభా కాలాన్ని పెంచాలా వద్దా అనే అంశంపై ఈ నెల 17న జరగబోయే బీఏసీ సమా వేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. స్వాతంత్ర్య దినో త్సవ వేడు కల సందర్భంగా అసెంబ్లీని విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా తీర్చిది ద్దామని, ఆగస్టు 14, 15 తేదీల్లో సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు అసెంబ్లీ ప్రాంగణాన్ని సందర్శించడానికి, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించడానికి స్పీకర్ ప్రజలకు అవకాశం కల్పించారని వెల్లడించారు. "ప్రజా సమస్యలపై చర్చించేంద ుకైనా వైఎస్సార్సీపీ సభ్యులు అసెంబ్లీకి రావాలి. డీఎస్సీ-2025పై దుష్ప్రచారాలు మానుకోవాలి. డీఎస్సీపై అసెం బ్లీలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ ప్రజా సమస్యలు పక్కనపెట్టి శవరాజకీయాలు చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్ర, శనివారాల్లో అసెంబ్లీ ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. సాయంత్రం 6 నుంచి 9గంటల వరకు జరిగే ఈ కార్యక్రమాలకు సామాన్య ప్రజలు అందరూ రావచ్చు. అసెంబ్లీ లోపల చూసేందుకూ అనుమతిస్తాం." - జీవీ ఆంజనేయులు, ప్రభుత్వ చీఫ్‌విప్‌గవర్నర్ అధికారిక నోటిఫికేషన్ జారీ : మరోవైపు ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాల నిర్వహణకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఇప్పటికే అధికారిక నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 17న ఉదయం 9 గంటలకు శాసనసభ, ఉదయం 10 గంటలకు శాసన మండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలను ఎన్ని రోజుల పాటు నిర్వహించాలనే అంశంపై ఉభయ సభల బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశమై తుది నిర్ణయం తీసుకోనుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ వర్షాకాల సమా వేశాలు 4 రోజుల పాటు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని పలు కీలక అంశాలపై ఈ సమావేశాల్లో చర్చించడంతో పాటు వివిధ

## బస్సు ప్రయాణికులే టార్గెట్ - ఫ్యామిలీ దొంగల ముఠా అరెస్ట్



**అనంతపురం జిల్లా:**అనంతపురం జిల్లాలో బస్సు ప్రయాణికులే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న ఓ భారీ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, ఆటోల్లోకి ఎక్కి ప్రయాణికుల వస్తువులు దోచుకెళ్తున్న ముఠా ఆట కట్టించారు. ఈ దొంగతనాలకు పాల్పడుతున్న వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం విస్మయానికి గురి చేసింది. మొత్తం ఎనిమిది చోరీ కేసుల్లో సంబంధం ఉన్న ఈ ముఠాను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ పి.జగదీశ్ వెల్లడించారు. కిక్కిరిసిన బస్సులే టార్గెట్ : ఈ ముఠా సభ్యులు పక్కా ప్లాన్‌తో చోరీలు చేస్తున్నారు. ప్రధానంగా రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులను వీరు టార్గెట్ చేసుకున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే ఆటోల్లోనూ ఎక్కుతారు. సాధారణ ప్రయాణికుల్లాగే వారిలో కలిసిపోతారు. తోటి ప్రయాణికులతో చాలా సానుభూతిగా మాటలు కలుపుతారు. వారి దృష్టి మళ్లించి లగేజీ బ్యాగులు, వ్యానిటీ బ్యాగుల్లో ఉన్న నగలు, నగదును క్షణాల్లో మాయం చేస్తారు. పని పూర్తికాగానే ఎవరికీ అనుమానం రాకుండా మధ్యలోనే బస్సు దిగి ఉడాయిస్తారు. మైనర్ల చేతికి పని : ఈ ఫ్యామిలీ ముఠా అకృత్యాలు పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురి చేశాయి. దొంగతనాల కోసం కుటుంబంలోని పెద్దలు మాత్రమే కాకుండా పిల్లలను కూడా వాడుకున్నారు. కుటుంబంలోని మైనర్లకు చోరీలు చేయడం ఎలాగో ముందుగానే శిక్షణ ఇచ్చారు. వారి ద్వారానే రద్దీగా ఉండే బస్సుల్లో దొంగతనాలు చేయించారు. చిన్నారులు కావడంతో తోటి ప్రయాణికులు ఎవరూ అను మానించరని వారు ఈ ఎత్తుగడ వేశారు. పోలీసుల నిఘా : గత కొద్ది రోజులుగా అనంతపురం జిల్లాలో ఈ తరహా దోపిడీలు విపరీతంగా పెరిగిపోయాయి. బాధితుల నుంచి పోలీసులకు వరుసగా ఫిర్యాదులు అందాయి. దీంతో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిఘా ముమ్మరం చేశారు. పలుచోట్ల దొంగతనాలకు పాల్పడు తున్నట్లు ఆధారాలు సేకరించారు. పక్కా సమాచారంతో ఈ ముఠాను వలపన్ని పట్టుకు న్నారు. మొత్తం ఎనిమిది కేసుల్లో నిందితులుగా ఉన్న ఏడుగురు పెద్దలతో పాటు ఐదుగురు మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. రూ. 46 లక్షల సొత్తు స్వాధీనం : అరెస్ట్ చేసిన నిందితులను పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. వారి వద్ద నుంచి భారీగా సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. మొత్తం రూ. 46 లక్షల విలువ చేసే 313.14 గ్రాముల బంగారు ఆభరణాలు, 100 గ్రాముల వెండి వస్తువులను సీజ్ చేశారు. అలాగే ప్రయాణికుల నుంచి దొంగిలించిన రూ. 2.50 లక్షల నగదును కూడా రికవరీ చేశారు. ఇలాంటి ముఠాల పట్ల ప్రజలు, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ప్రయాణాల్లో విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు.

## అమరావతి పేరుతో జరుగుతున్న దోపిడీని వ్యతిరేకించాలి



**అమరావతి :** ఏపీలో అమరావతి రాజధాని పేరిట జరుగుతున్న దోపిడీని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని వైసీపీకి చెందిన మాజీ మంత్రి అంబటి రాంబాబు రాష్ట్ర ప్రజానికానికి పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరులో మీడియాతో మాట్లాడారు. అమరావతి నిర్మాణ పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా అప్పులు సైతం చేస్తున్నారని మండి పడ్డారు. అమరావతి అద్భుత నగరమంటూ ప్రచారం చేసుకుంటూ బిజినెస్ చేసుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు అవలంభిస్తున్న విధానాల వల్ల అమరావతి ఎప్పటికీ పూర్తి కాదని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అమరావతిలో రోడ్ల నిర్మాణంలో కిలోమీటర్ రోడ్డుకు రూ.180 కోట్లు ఖర్చు చేయడం దారుణమని అన్నారు. అమరావతిలో జరుగుతున్న వ్యయాలపై ప్రజలు, మేధావులు ఆలోచించి కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. తీసుకువచ్చి వాటిలోనూ కమీషన్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..